మాట్లాడుతున్న ఎమ్మెల్యే విజయరమణారావు

ఫొటోగ్రాఫర్ల సంక్షేమానికి కృషి

సుల్తానాబాద్ రూరల్, అక్టోబర్ 6 : ఫొటోగ్రాఫర్ల సమస్యలను పరిష్కరిస్తూ, వారి సంక్షేమానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. నర్సయ్యపల్లిలో ఆదివారం ఫొటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ మండల కమిటీని ప్రమాణ స్వీకారోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. జిల్లా కేంద్రంలో ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ నూతన భవన నిర్మాణానికి త్వరలోనే శంకుస్థాపన చేసుకుందామని తెలిపారు. అధ్యక్షుడు పూసాల రామకృష్ణ కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించారు. నాయకులు మినుపాల ప్రకాశ్ రావు, అంతటి అన్నయ్యగౌడ్, సాయిరి మహేందర్, కందుకూరి ప్రకాశ్ రావు, రేకులపల్లి సుష్మ శశాంక్, బుర్ర శ్రీనివాస్, చిలుక సతీశ్, వేగోళం అబ్బయ్యగౌడ్, పోగులు విజయ్, కుమార్ కిశోర్, యెల్లె రాజు ఉన్నారు.

మల్లన్న ఆలయాన్ని అభివృద్ధి చేశాం

మాట్లాడుతున్న మల్లేశంయాదవ్, పాలకవర్గం

ఓదెల, అక్టోబర్ 6: ఓదెల మల్లికార్జున స్వామి ఆలయాన్ని తమ పదవి కాలంలో సాధ్యమైనంత అభివృద్ధి చేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ మేకల మల్లేశంయాదవ్, పాలకవర్గ సభ్యులు తెలిపారు. మరో రెండు రోజుల్లో ఆలయ పాలక వర్గ కమిటీ పదవి కాలం ముగుస్తుండడంతో ఆదివారం విలేకరులతో మాట్లాడారు. తమ పదవి కాలంలో చేసిన అభివృద్ధిని వివరించారు. బంగారు, మదన పోశమ్మ, కోనేరుల నిర్మాణం, దాతల సహకారంతో వీరభద్రస్వామి ఆలయం, హైమాస్ లైట్ల ఏర్పాట్లు చేశామని తెలిపారు. కాంట్రాక్టర్ సహకారంతో రూ. 60లక్షలతో గెస్ట్ హౌస్ నిర్మాణం, యాత్రికుల గదులు నిర్మాణంలో ఉన్నట్లు పేర్కొన్నారు. మడక, పెద్దపల్లి సుల్తానాబాద్‌లలో ఆలయ కమాన్ నిర్మించడానికి తీర్మానం చేశారు. పలు అభివృద్ధి పనులు జరగాల్సి ఉందని తెలిపారు. సమావేశంలో డైరెక్టర్లు ఆరెల్లి మొండయ్య, బత్తుల రమేశ్, కనికిరెడ్డి సతీశ్, మ్యాడగోని శ్రీకాంత్, రాపర్తి మల్లేశ్, కుమార్, శ్రీనివాస్, మొగిలి, వెంకటస్వామి, రాజన్న, మహేందర్‌రెడ్డి, కిశోర్ పాల్గొన్నారు.

దరఖాస్తు గడువు పొడిగింపు

కమాన్‌పూర్, అక్టోబర్ 6: ఓపెన్ స్కూల్ విధానంలో పదో తరగతి, ఇంటర్‌లో ప్రవేశాలకు దరఖాస్తు గడువును ఈనెల 31 వరకు ప్రభుత్వం పొడిగించినట్లు కమాన్‌పూర్ జిల్లా పరిషత్ పాఠశాల హెచ్‌ఎం ఇల్లందుల విజయ్‌కుమార్ తెలిపారు. బడి మానేసిన, 10వ తరగతి ఫెయిల్ అయిన 14 సంవత్సరాలు నిండిన వారు ఓపెన్ విధానంలో చదువుకునే అవకాశం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.

దుర్గామాత మండపాల్లో పూజలు..అన్నదానాలు

ముత్తారం : పూజల్లో పాల్గొన్న దీక్షాపరులు

పెద్దపల్లి రూరల్, అక్టోబర్ 6: మండలంలోని ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాల్లో నెలకొల్పిన దుర్గమాత మండపాల్లో భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. దాతలు అన్నదానాలు నిర్వహించారు. అమ్మవారు ఆదివారం శ్రీలలితా త్రిపుర సుందరీదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

చండీహోమం

ధర్మారం,అక్టోబర్6: ఎర్రగుంటపల్లి శివారులోని పరివార సమేత శ్రీ దుర్గాభవాని ఆలయంలో చండీహోమం నిర్వహించారు. ఆలయ కార్యనిర్వాహకులు నూతి విజయలక్ష్మి పర్యవేక్షణలో అర్చకుడు తోవిటి అభిరామ్ ఆచార్య హోమం చేశారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించి అన్నదానం చేశారు.

లలితాదేవిగా దుర్గామాత దర్శనం

ముత్తారం, అక్టోబర్ 6: దేవీ నవరాత్రోత్సవాల్లో భాగంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాల్లో అమ్మవారికి భక్తులు పూజలు చేస్తున్నారు. ఆదివారం రోజున దుర్గామాత లలితా దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు లలితాదేవి అవతారంలో అలంకరించి పూజలు చేశారు.

కమాన్‌పూర్, అక్టోబర్ 6: మండల కేంద్రంలోని సుభాష్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపంలో భజన చేశారు. శనివారం రాత్రి అమ్మరాజు గురు స్వామి ఆధ్వర్యంలో భజన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భవానీ దీక్షాపరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సుభాష్‌నగర్ యూత్ ఆధ్వర్యంలో దీక్షాపరులకు సత్కారం చేశారు. కార్యక్రమంలో అనవేణి లక్ష్మీరాజం, మల్యాల నరేశ్, పొన్నం సతీశ్ గౌడ్, పెంగాల అవినాశ్, సిద్ధార్థ్, నారగోని భవాని, ప్రశాంత్, రాజు భవాని, సరిత భవాని, వినయ్, కంజుల రాజు, సంపత్ పాల్గొన్నారు.

రూ.వెయ్యి కోట్లతో ఆటో కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

మాట్లాడుతున్న నాయకులు

కమాన్‌పూర్, అక్టోబర్ 6: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేయడంతో యేళ్ల తరబడి ఆటోలను నమ్ముకొని జీవనోపాధి పొందుతున్న వేలాది కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఆటో యూనియన్ల జేఏసీ అధ్యక్షుడు మంద రవికుమార్ పేర్కొన్నారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.వెయ్యి కోట్లతో ప్రత్యేక ఆటో కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటి వరకు మరణించిన 60 మంది ఆటో డ్రైవర్ల కుటుంబాలకు ప్రత్యేక కార్పొరేషన్ ద్వారా రూ.25లక్షల చొప్పున నష్ట పరిహారం అందించాలని కోరారు. చనిపోయిన ఆటో డ్రైవర్ కుటుంబానికి రూ.5లక్షలు బీమా కల్పించాలన్నారు. 50 ఏళ్లు పైబడిన ఆటో డ్రైవర్లకు రూ.10వేల పింఛన్ ఇప్పించాలని, ఆటో ఇన్సూరెన్సును రూ.1000కి తగ్గించాలని, లైసెన్సు కలిగి ఉన్న ఆటో డ్రైవర్లకు 80 శాతం సబ్సిడీతో ఏలాంటి పూచికత్తు లేకుండా ప్రభుత్వమే ఆటోలు ఇప్పించేలా చూడాలని కోరారు. సమావేశంలో జేఏసీ జిల్లా ఇన్‌చార్జి కాశిపేట రాజయ్య, మండల అధ్యక్షుడు కందుల నర్సింగం, ఆటో యూనియన్ మండల అధ్యక్షులు మట్ట నర్సయ్య, కుమారస్వామి, కేశెట్టి రమేశ్, బొడ్డు రవి, సంకిత, సదయ్య పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

ముత్తారం, అక్టోబర్ 6: దర్యాపూర్ మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు ఇటీవల బదిలీ కాగా పూర్వ విద్యార్థులు ఆదివారం సన్మానించారు. విద్యార్థులు అప్పటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఆటపాటలతో సందడి చేశారు. గురువులకు సన్మా నం చేశారు. ఇక్కడ ఎస్సై నరేశ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పరిష్కరించాలి

పెద్దపల్లి రూరల్, అక్టోబర్ 6: గ్రామపంచాయతీలలో ఇప్పటి వరకు వివిధ కారణాలతో పెండింగ్‌లో ఉన్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తులకు ఈ నెల 10 లోగా పరిష్కారం చూపాలని జిల్లాపంచాయతీ అధికారి వీరబుచ్చయ్య అన్నారు. అప్పన్నపేటలో డీపీవో ఆదివారం పర్యటించారు. పన్నుల వసూళ్లు, ఎల్ఆర్ఎస్ దరఖాస్తులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. కార్యక్రమంలో డీఎల్పీవో వేణుగోపాల్, కార్యదర్శి శ్రీలత ఉన్నారు.

కంటి వైద్య శిబిరానికి స్పందన

కోల్‌సిటీ, అక్టోబర్ 6: ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన కంటి వైద్య శిబిరానికి స్పందన వచ్చిందని 32వ డివిజన్ కార్పొరేటర్ ఐత శివకుమార్ తెలిపారు. సింగరేణి ఆర్జీ-1 జీఎం లలిత్ కుమార్ శిబిరాన్ని ప్రారంభించారు. దాదాపు 400 మంది హాజరు కాగా, వీరిలో కంటి సమస్య తీవ్రత ఉన్న 220 మందిని గుర్తించారు. వీరికి త్వరలోనే హైదరాబాద్‌లోని శంకర్ ఐ విజన్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో ఉచితంగా కంటి ఆపరేషన్లు చేస్తామని తెలిపారు. అనంతరం గోదావరిఖని ప్రెస్‌క్లబ్ బాయ్ దస్తగిరికి ఫౌండేషన్ తరపున 50 కిలోల బియ్యం అందజేశారు. ఫౌండేషన్ సభ్యులు విజయానంద్, ప్రశాంత్, క్రాంతి కుమార్, స్వచ్ఛంద సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

కలం స్నేహం ఆవిర్భావ దినోత్సవం

పెద్దపల్లి,అక్టోబర్ 6: జిల్లా కేంద్రంలోని సిరి ఫంక్షన్ హాలులో ఆదివారం కలం స్నేహం ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా బతుకమ్మ కవితోత్సవం నిర్వహించారు. అనంతరం జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షురాలిగా అనాసి జ్యోతి, కార్యనిర్వాహక సభ్యులుగా అనాసి జ్యోతి, విన్నకోట పద్మావతి, సందుపట్ల శారద, వేముల వరలక్ష్మి, సాయిని జయప్రద, భీమవరపు జ్యోతి, నీరజ, బోడ రాజేశ్వరి ఎన్నికయ్యారు. కలం స్నేహం వ్యవస్థాపకుడు శ్రీమాన్ గోపాల్ ఆచార్య, హరి ప్రియ, గీతశ్రీ, తహసీల్దార్ తూము రవీందర్, డీపీవో వీరబుచ్చయ్య, అకౌంట్ ఆఫీసర్ వై అనిత, పీజీ హెచ్‌ఎం ఈర్ల శోభారాణి, ఆర్‌యూపీపీ తెలంగాణ జిల్లా అధ్యక్షుడు సట్టు కనకయ్య, కలంస్నేహం సభ్యులు పాల్గొన్నారు.

ఆర్జీ-2లో బాడీ బిల్డింగ్ పోటీలు ప్రారంభం

యైటింక్లయిన్ కాలనీ, అక్టోబర్ 6ః సింగరేణి ఆర్జీ-2 ఏరియా డిపార్ట్‌మెంటల్ స్థాయి బాడీ బిల్డింగ్, పవర్ లిఫ్టింగ్ పోటీలు ఆదివారం నుంచి ప్రారంభమయ్యాయి. స్థానిక సీఈఆర్ క్లబ్‌లో ఈ పోటీలను ఆర్జీ-2 స్పోర్ట్స్ సూపర్‌వైజర్ నరేందర్ రెడ్డి హాజరై ప్రారంభించారు. అనంతరం కార్మికులు తమ శక్తి సామర్థ్యాలను ప్రదర్శించారు. కంపెనీ స్థాయి, కోలిండియా లెవల్ పోటీలకు అర్హత సంపాదించి సంస్థకు పేరు తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో డబ్ల్యూపీఎస్ సమన్వయ కర్తలు, ఉద్యోగులు పాల్గొన్నారు.

బియ్యం వితరణ

పెద్దపల్లి, అక్టోబర్ 6: పట్టణంలోని 20వ వార్డుకు చెందిన షేక్ బాబా అనారోగ్యంతో మంచినికే పరిమితం కాగా, విజ్ఞన్న యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు అల్లం వినోద్ రెడ్డి 50కేజీల బియ్యాన్ని పంపిచారు. ఈ మేరకు ఆదివారం యువసేన సభ్యులు బాధిత కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో ఎండీ సుభాన్, ఎండీ రజాక్, తాజ్‌బాబా, బొడ్డు నరేశ్, వీరేశం, రాహుల్ పాల్గొన్నారు.

మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలి

పెద్దపల్లి టౌన్, అక్టోబర్ 6: లెక్టరేట్ ఎదుట నిర్వహించనున్న ధర్నాను విజయవంతం చేయాలని సీఐటీయూ అనుబంధ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు సీపెల్లి రవీందర్ కోరారు. ఆదివారం ఆయన విలేకరులతోమాట్లాడారు. మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం తలపెట్టిన ధర్నాకు కార్మికులు హాజరుకావాలని కోరారు.

ఎమ్మెల్యేకు ఆహ్వానం

గోదావరిఖని, అక్టోబర్ 6: ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో త్వరలో రామగుండం నియోజకవర్గ స్థాయిలో ఏర్పాటు చేస్తున్న అంబేద్కరిజం శిక్షణ తరగతులకు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్‌ను ఆహ్వానించారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసిన నాయకులు శిక్షణ తరగతులకు ముఖ్యఅతిథిగా ఆహ్వానం పలికారు. ఇక్కడ అంబేద్కర్ యువజన సంఘం జాతీయ అధ్యక్షుడు మామిడిపల్లి బాపయ్య, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ విజలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బొంకూరి మధు, జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

విజయవంతం చేయండి

మంథని, అక్టోబర్06: ఈనెల 7 నుంచి 10 వరకు పెద్దపల్లి లో నిర్వహించనున్న ఇండియా మిషన్ వార్షిక సభలను విజయవంతం చేయాలని ఇంటర్నేషనల్ మిషన్స్ ఇండియా ప్రధాన కార్యదర్శి అంకరి కుమార్ ఆదివారం ఒక ప్రకటన పేర్కొన్నారు. ఈ సభలకు ముఖ్య ప్రసంగికులుగా బిషప్ జాన్ గొల్లపల్లి, బ్రదర్ ప్రకాష్, బ్రదర్ పీపీ స్వామి, డాక్టర్ జె చిరంజీవి, డాక్టర్ జేమ్స్ స్టీఫెన్, రెవరెండ్ సిన్హా, రెవరెండ్ జోనాథన్ ఎడ్వర్డ్ వస్తున్నట్లు పేర్కొన్నారు. పెద్దపల్లి ఇండియా మిషన్ స్కూల్ ఆవరణలో ఐఎంఐ, ఎఫ్ఈసీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించే ఇండియా మిషన్ వార్షిక సభలకు 11 ఫీల్డ్‌ల నుండి పెద్ద ఎత్తున క్రైస్తవులు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

కల్వచర్ల వాసికి కర్షక రత్న అవార్డు

రామగిరి, అక్టోబర్ 6: బహుజన సాహిత్య అకాడమీ వారు వ్యవసాయ రంగంలో కర్షక రత్న జాతీయ అవార్డును కల్వచర్ల గ్రామానికి చెందిన యాదగిరి శ్రీనివాస్‌కు ప్రధానం చేశారు. తిరుపతిలో జరిగిన బీఎస్ఏ దక్షిణ భారత 8వ సాహిత్య సమ్మేళనంలో అవార్డుతో సత్కరించారు. నేర్చుకున్న చదువును సొంత పొలంలో పాటిస్తూ భూమి సారం కాపాడుకుంటూ వారసత్వ దేశవాళి వరి విత్తనాలను భావితరాలకు అందించాలనే తపనతో తగిన జాగ్రత్తలు తీసుకుంటున్న శ్రీనివాస్‌ను అభినందించారు.

రామగుండంలో మసీదు ప్రారంభం

మసీదు ప్రారంభోత్సవంలో ముస్లిం మతపెద్దలతో ఎమ్మెల్యే

జ్యోతినగర్(రామగుండం), అక్టోబర్ 6: రామగుండంలోని 20వ డివిజన్ రైల్వేస్టేషన్ ఏరియాలోని ఇటీవల నిర్మించిన మస్జీద్ ఏ ఉమర్ ఫరూఖ్ మసీదును ఆదివారం రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల ఆర్థిక అభివృద్ధికి అహర్నిశలు కృషిచేస్తుందని, సామాజిక, ఆర్థికంగా, రాజకీయంగా ప్రతి ఒక్కరూ ఎదుగాలన్నారు. అర్హులైన లబ్దిదారులకు ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇక్కడ డివిజన్ కార్పొరేటర్ కన్నూరి సతీశ్‌కుమార్, మాజీ కౌన్సిలర్ ఈసంపల్లి అంజులు, డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు సిరిశెట్టి సతీశ్, నాయకులు, ముస్లిం మతపెద్దలు ఉన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం స్థల పరిశీలన

కాల్వశ్రీరాంపూర్, అక్టోబర్ 6: మండలంలోని ఇద్లాపూర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు గ్రామస్తులతో కలిసి ఆదివారం స్థల పరిశీలన చేసినట్లు మాజీ ఎంపీపీ గోపగాని సారయ్యగౌడ్ తెలిపారు. గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రానికి స్థలం లేక ఇబ్బందులు పడుతున్నట్లు గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు గ్రామ శివారులో స్థల పరిశీలన చేశారు. అందులో ఉన్నచెట్లు, ముళ్ల పొదలను తొలగించి చదును చేశారు. ఇద్లాపూర్ నుంచి జాఫర్‌ఖాన్‌పేట ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న ముళ్ల పొదలను తొలగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఇక్కడ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాజనవేన సదయ్య, రైతులు, పలువురు నాయకులు ఉన్నారు.

మడిపల్లిలో సినిమా షూటింగ్ సందడి

కాల్వశ్రీరాంపూర్, అక్టోబర్ 6: మండలంలోని మడిపల్లిలో ఆదివారం సినిమా షూటింగ్ చేయడంతో గ్రామంలో సందడి కనిపించింది. ఓదెల గ్రామానికి చెందిన డైరెక్టర్ సంపత్ నంది దర్శకత్వంలో ఓదెల-2 సినిమాలోని పలు సన్నివేశాలను మడిపల్లి హుస్సేన్‌మియా వాగు ఒడ్డున ఉన్న శివలింగం వద్ద ప్రముఖ హీరోయిన్ తమన్నాపై చిత్రీకరించారు. ఈ సందర్భంగా దర్శకుడు సంపత్ నందిని పలువురు సత్కరించారు. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

గ్రామాల్లో ఈజీఎస్ సామాజిక తనిఖీ సభలు

జూలపల్లి, అక్టోబర్ 6 : కుమ్మరికుంట, పెద్దాపూర్, నాగులపల్లి, జూలపల్లి, చీమలపేట, తేలుకుంట, కాచాపూర్‌లో ఆదివారం ఈజీఎస్ సామాజిక తనిఖీ గ్రామసభలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో 1 ఏప్రిల్ 2023 నుంచి 31 మార్చి 2024 మధ్య కాలంలో ఖర్చు చేసిన నిధులు, పనుల వివరాలు చదివి వినిపించారు. పనులు చేసినా సకాలంలో వేతనాలు చెల్లించడం లేదని కూలీలు పేర్కొన్నారు. సోమవారం ఉదయం 10 గంటలకు మండలస్థాయి సామాజిక తనిఖీ ప్రజా వేదిక నిర్వహించనున్నట్లు ఏపీవో సదానందం వెల్లడించారు. ఇక్కడ పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఆర్పీలు పాల్గొన్నారు.

కార్యవర్గం

జూలపల్లి, అక్టోబర్ 6 : జూలపల్లిలో ఆదివారం అంబేద్కర్ యువజన సంఘం గ్రామ కమిటీ ఎన్నికలు నిర్వహించారు. గౌరవాధ్యక్షులుగా న్యాతరి లింగయ్య, మానుమండ్ల సంపత్, మోదుంపెల్లి భూమయ్య, అధ్యక్షుడిగా నెరువట్ల ఆనంద్, ఉపాధ్యక్షులుగా నెరువట్ల తేజ్‌రాజ్, మానుమండ్ల దుర్గయ్య, మొదుంపెల్లి గంగమల్లు, ప్రధాన కార్యదర్శిగా మానుమండ్ల కన్నయ్య, కోశాధికారిగా ఏదుల్ల మల్లేశం, సంయుక్త కార్యదర్శిగా నెరువట్ల దుర్గయ్య, ప్రచార కార్యదర్శులుగా మానుమండ్ల దుర్గయ్య, నెరువట్ల మల్లేశంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సభ్యులుగా న్యాతరి అంజయ్య, నెరువట్ల శ్రీకాంత్, మానుమండ్ల వేణు, వడ్లూరి చంద్రమౌళి, నెరువట్ల అంజయ్య, నర్సింగం నియమితులయ్యారు.

ఆటో యూనియన్ జేఏసీ కార్యవర్గం

కమాన్‌పూర్, అక్టోబర్ 6: ఆటో యూనియన్ జేఏసీ మండల కమిటీని రాష్ట్ర అధ్యక్షుడు మంద రవికుమార్, జిల్లా ఇన్‌చార్జి కాశిపేట రాజయ్య ఆదివారం ప్రకటించారు. జేఏసీ మండల అధ్యక్షుడిగా కందుల నర్సింగం, ఉపాధ్యక్షులుగా కుమారస్వామి, సదయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా తాటికొండ కనకయ్య, సంయుక్త కార్యదర్శిగా చిగురు మొండయ్య, ప్రచార కార్యదర్శులుగా కేశెట్టి రమేశ్, ఆకుల రాజు, కార్యవర్గ సభ్యులుగా శ్రీనివాస్, మల్లేశ్, కొమురయ్య, దాసరి శంకర్, జావీద్‌లను ఎన్నుకున్నారు.

సుల్తానాబాద్ రూరల్, అక్టోబర్ 6: మండలంలోని కాట్నపల్లిలో ఆదివారం సీఐటీయూ అనుబంధ ఆటో డ్రైవర్ల సంఘం సర్వసభ్యసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్స్ యూనియన్ గ్రామ కమిటీని ఏఐఆర్‌టీడబ్ల్యూఎఫ్ జిల్లా కార్యదర్శి వేల్పుల కుమారస్వామి ప్రకటించారు. అధ్యక్షుడిగా పొన్నాల ఉపేందర్, ప్రధాన కార్యదర్శిగా బుర్ర చిరంజీవి, కోశాధికారిగా పొన్నాల శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా నాంపల్లి శ్రీనివాస్, రాపక లింగయ్య, సహాయ కార్యదర్శులుగా పొన్నాల కొమురయ్య, బుర్ర శ్రీకాంత్, సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

డీసీఎం వ్యాన్ అసోసియేషన్ కార్యవర్గం

పెద్దపల్లి టౌన్, అక్టోబర్ 6:పెద్దపల్లి డీసీఎం వ్యాన్ అసోసియేషన్ అధ్యక్షుడిగా మహమ్మద్ ఆరీఫ్, ప్రధాన కార్యదర్శిగా ఠాకూర్ బాలాజీసింగ్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు గౌరవాధ్యక్షుడు సయ్యద్ మస్రత్ తెలిపారు. ఆదివారం వ్యాన్ అసోసియేషన్ కార్యాలయంలో నూతన కమిటీ బాధ్యులను సన్మానించారు. అసోసియేషన్ అభివృద్ధికి కృషి చేస్తామని ఆరిఫ్, బాలజీసింగ్ తెలిపారు. ఇక్కడ నాయకులు ప్రభాకర్, నరేశ్, తాహెర్‌బాయి పాల్గొన్నారు.

సింగరేణి, పెస్‌క్లబ్ ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్

గోదావరిఖని, అక్టోబర్ 6: సింగరేణి ఆర్జీ-1 అధికారులు, గోదావరిఖని ప్రెస్‌క్లబ్ పాత్రికేయులకు ఆదివారం జవహర్‌లాల్ నెహ్రూస్టేడియంలో ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ జరిగింది. ఆర్జీ-1 జీఎం డీ లలిత్‌కుమార్ మ్యాచ్‌ను ప్రారంభించారు. ఈ మ్యాచ్‌లో ఆర్జీ-1 అధికారుల జట్టు విజయం సాధించింది. ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్‌ఠాకూర్ విజేతలకు ట్రోఫీ ప్రధాన చేశారు. ఇక్కడ ఏఐటీయూసీ సెంట్రల్ సెక్రటరీ స్వామి, డిప్యూటీ జనరల్ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య, సీఎంఓఏఐ ప్రెసిడెంట్ శ్రీనివాస్, పర్సనల్ మేనేజర్ కిరణ్‌బాబు, ప్రెస్‌క్లబ్ ప్రెసిడెంట్ పూదరి కుమార్, ప్రధానకార్యదర్శి శ్యామ్‌సుందర్, ప్రాజెక్టు అధికారి చంద్రశేఖర్, ఎస్‌సీ వరప్రసాద్, సాయిప్రసాద్, క్రాంతికుమార్, సీనియర్ పీఓలు బంగారు సారంగపాణి, హన్మంతరావు, స్పోర్ట్స్ సూపర్‌వైజర్ రమేశ్, కోఆర్డినేటర్ సంతోష్‌రెడ్డి ఉన్నారు.

బియ్యం పంపిణీ

గోదావరిఖని, అక్టోబర్ 6: గోదావరిఖని ప్రెస్‌క్లబ్ బాయి దస్తగిరికి ఆలయ ఫౌండేషన్ నాయకులు 20కిలోల బియ్యం పంపిణీ చేశారు. ఎల్‌బీనగర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో డయాలసిస్‌తో బాధపడుతున్న దస్తగిరికి ఫౌండేషన్ నాయకులు విజయానంద్, ఐత శివకుమార్, కుమార్ బియ్యం అందజేశారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED
★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073. NT-331783-AII

DASARA OFFER
★Invest 15 Lakhs and get Monthly Income 10,000/- for more details Contact: Dr. Financial Consultants. 8106826332, 9391665516. NT-333073

పాస్ పోర్ట్ పోయినది
నేను పన్యాల రాజిరెడ్డి తండ్రి:హన్మంతరెడ్డి గ్రామం. రామన్నపల్లె మండలం తంగళ్ళపల్లి నాయొక్క ఇ-6709720 నెంబర్ గల పాస్ పోర్ట్ రామన్న పల్లె నుండి సిరిసిల్ల బస్టాండ్ కు బైకు పై వెళుతుండగా ఎక్కడో పడిపోయింది. దొరికిన వారు సంప్రదించగలరు.
సెల్ : 9908062659

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

ఓసీపీ-1లో ఎలక్ట్రికల్ డీఎంఎస్ పర్యటన

యైటింక్లయిన్‌కాలనీ, అక్టోబర్ 06 ః సింగరేణి సంస్థ ఆర్జీ-3 పరిధిలోని ఓసీపీ-1లో ఆదివారం ఎలక్ట్రికల్ డీఎంఎస్ రాజీవ్‌ఓం ప్రకాష్ వర్మ పర్యటించారు. ప్రాజెక్టు అధికారి రాధాకృష్ణతో కలిసి వ్యూపాయింట్ ద్వారా కొత్త ప్రారంభం కానున్న రామగుండం కోల్ మైన్,ఓసీపీ-1 విస్తరణ ప్రతిపాదన సర్వే మ్యాప్‌ను పరిశీలించారు. అనంతరం ఫేజ్-2 సబ్ స్టేషన్ బిలాయి ఫీడర్‌ను, ఫేస్-1 సబ్ స్టేషన్‌ను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఎలక్ట్రికల్ సిబ్బంది విధులు నిర్వహించేటప్పుడు తప్పనిసరిగా రక్షణ సూత్రాలు అమలు చేయాలని సూచించారు. ఏ మాత్రం నిర్లక్ష్యం వహించినా పెను ప్రమాదం వాటిల్లుతుందని తెలిపారు. ఆయన వెంట ప్రాజెక్టు మేనేజర్ ఉదయ హరిజన్, ఇంజనీర్ విజయశేఖర్‌బాబు, ఉదయ భాస్కర్, వెంకటేశ్వర్ రావు, రాజు, అరవింద్ పాల్గొన్నారు.

విజేత జట్టుకు బహుమతి అందజేస్తున్న సింగరేణి జీఎం

క్రికెట్ పోటీల విజేత సీఎన్‌సీ జట్టు

మగిరి, అక్టోబర్ 6: స్థానిక జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాల ఆవరణలో పెద్దపల్లి ఎస్‌జీఎఫ్‌టీ కెప్టెన్ పల్లె సాక్షిత్ రావు ఆధ్వర్యంలో రెండు రోజులుగా హోరాహోరీగా సాగుతున్న అండర్-16 క్రికెట్ పోటీలు ముగిశాయి. ఆదివారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో గోదావరిఖని జట్టుపై సెంటినరీకాలనీ జట్టు విజయం సాధించింది. సింగరేణి ఎక్స్‌ప్లోజివ్ జీఎం బైద్య విజేతకు ట్రోఫీ అందజేశారు. జేఎన్‌టీయూ ఫ్యాకల్టీ బుద్ధుల రవీందర్, పాత్రికేయులు పీవీ రావు, బుర్ర తిరుపతి, చిందం రమేశ్, పీఈటీ శేఖర్, తన్నీరు ప్రదీప్, సందెవేన కుమార్, జగ్గు, పల్లె సాక్షిత్ రావు, కృష్ణవేణి కెప్టెన్ యశ్వంత్ పాల్గొన్నారు.

9న పద్మశాలీ ప్రతిభా పురస్కారాలు

కోల్‌సిటీ, అక్టోబర్ 6: రామగుండం పద్మశాలీ సేవా సంఘం ఆధ్వర్యంలో జిల్లా స్థాయి పద్మశాలి ప్రతిభా పురస్కారాలు ప్రదానం చేస్తున్నట్లు ఆ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చిప్ప రాజేశం, ఆడెపు శంకర్, పిట్ట లక్ష్మీనర్సయ్య, కొండ సంపత్, నూతి తిరుపతి, అనుముల కళావతి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థుల ప్రతిభను గుర్తించి వారిని సమాజానికి పరిచయం చేయాలన్న ఉద్దేశంతో చేపడుతున్న ఈ పురస్కారాల ప్రదానోత్సవానికి రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్, రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్, తెలంగాణ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వీరమోహన్, జిల్లా అధ్యక్షుడు వేముల రామ్మూర్తి తదితరులు హాజరవుతున్నారనీ, పద్మశాలీ కులస్తులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

పీఈటీకి పరామర్శ

కమాన్‌పూర్, అక్టోబర్ 6: కమాన్‌పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదేళ్లు పీఈటీగా పని చేసిన హనుమయ్య హైదరాబాద్‌లో రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. బాధితుడు చికిత్స పొంది ఇంటికి రాగా, పూర్వ విద్యార్థులు ఆదివారం ఆయనను పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. 1990-91 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు బొంపెల్లి మొండయ్య, పిన్‌రెడ్డి కిషన్ రెడ్డి, ఉప్పు శ్రీనివాస్, వడ్లకొండ తిరుపతి, రావికంటి శ్రీనివాస్, అనిల్ రెడ్డి పరామర్శించి కోలుకోవాలని ఆకాంక్షించారు

గౌడ యూత్ కార్యవర్గం

ధర్మారం,అక్టోబర్ 6: దొంగతుర్తిలో గౌడ యూత్ కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా పాలకుర్తి ప్రశాంత్, ఉపాధ్యక్షులుగా బండి శ్రీకాంత్,రంగు నరేశ్, ప్రధానకార్యదర్శిగా బొంగాని అరుణ్, కోశాధికారిగా అమరగోని మహేష్, సంయుక్త కార్యదర్శిగా పల్లె చందు,కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు ముక్కెర ఆశాలు ,ఉపాధ్యక్షుడు పాలకుర్తి తిరుపతి, సభ్యులు పాల్గొన్నారు.

8న ఆదివరాహ స్వామి హుండీ లెక్కింపు

కమాన్‌పూర్, అక్టోబర్ 6: మండల కేంద్రంలోని ప్రసిద్ధ ఆదివరాహ స్వామి క్షేత్రంలోని హుండీ కానుకలను ఈనెల 8న లెక్కించనున్నట్లు ఆలయ కార్య నిర్వహణాధికారి కొసన కాంతారెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆలయ ఆవరణలో మంగళవారం ఉదయం 8 గంటలకు ప్రారంభమయ్యే లెక్కింపు కార్యక్రమంలో భక్తులు, ప్రజలు పాల్గొనవచ్చని తెలిపారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ..

మంథని/మంథని రూరల్, అక్టోబర్6: మంథనికి చెందిన చౌడారపు అమృత అనారోగ్యంతో బాధపడుతుండగా మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆదివారం పరామర్శించారు. మల్లెపల్లి మాజీ ఉప సర్పంచ్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఆత్కూరి సర్సయ్య దశదిన కర్మ కార్యక్రమానికి హాజరై, బాధిత కుటుంబాన్ని ఓదార్చారు. ఆయన వెంట మంథని మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ,బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఏగోళపు శంకర్ గౌడ్, తగరం శంకర్‌లాల్ ఉన్నారు.

సమిష్టితత్వం లోపమే బానిసత్వం

పెద్దపల్లి టౌన్, అక్టోబర్ 6: ఇన్నాళ్లు బానిసత్వంలో బతకడం సమిష్టితత్వం లోపించడమేనని జాగృతి అసోసియేటెడ్ ఎడిటర్ కుర్ర దుర్గారెడ్డి అన్నారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆధ్వర్యంలో ఆదివారం పెద్దపల్లి జూనియర్ కళాశాల మైదానంలో ఆదివారం నిర్వహించిన ప్రారంభిక్ శిక్షవర్గ ముగింపు కార్యక్రమానికి ఆయన హాజరై ప్రసంగించారు. ఇక్కడ ఆర్ఎస్ఎస్ విభాగ్ సర్ కార్యవాహ కొంపెల్ల రాజన్న, మల్లోజుల కిషన్‌జీ, గడ్డి రమేశ్, రామగిరి శ్రీనివాస్, ప్రయకరావు, నాగరాజు, మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి, గొట్టిముక్కల సురేశ్‌రెడ్డి. పుట్ట సదయ్య, పల్లె సదానందం, పర్శ సమ్మయ్య, దిలీప్‌కుమార్, తదితరులు ఉన్నారు.

ఓటు హక్కు నమోదు పై అవగాహన

పెద్దపల్లి టౌన్, అక్టోబర్ 6: రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి గుజ్జుల రామకృష్ణారెడ్డి గెలుపు ఖాయమని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి వెల్లంపల్లి శ్రీనివాసరావు ఆశాభావం వ్యక్తం చేశారు. ఆదివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు నమోదు చేయడంపై వాకర్స్‌కు అవగాహన కల్పించారు. ఇక్కడ దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం, నాయకులు పర్శ సమ్మయ్య, అక్కేపల్లి క్రాంతికుమార్,రాపర్తి గోపి, మంథెన కృష్ణ, బెజ్జంకి దిలీప్, శివంగారి సతీశ్, ఉప్పు కిరణ్‌కుమార్, రాజవీరు, మనోహర్, నరేశ్ పాల్గొన్నారు.

షీటీమ్‌పై అవగాహన

జ్యోతినగర్, అక్టోబర్ 6: ఎన్టీపీసీలోని శ్రీజ న్యూట్రిషన్ అండ్ ఫిట్‌నెస్ సెంటర్‌లో ఆదివారం షీటీమ్ ఇన్‌చార్జి ఏఎస్ఐ మల్లన్న ఆధ్వర్యంలో షీటీమ్ పై అవగాహన కల్పించారు. షీటీమ్ మెంబర్ స్నేహలత మహిళల భద్రత కోసమే షీటీమ్ పనిచేస్తుందని, ఎక్కడ మహిళలు, విద్యార్థినీలపై వేధింపులు జరిగిన 6303923700 సెల్ నెంబర్‌ను సంప్రదించాలన్నారు. ఆన్‌లైన్ మోసాలకు గురైతే 1930కి సమాచారం అందించాలన్నారు. ఇక్కడ షీటీమ్ సిబ్బంది సురేశ్, న్యూట్రిషన్ సెంటర్ కోచ్ ప్రేమలత ఉన్నారు.